కుతంత్రాలతో జగన్ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు

- 'జగనన్నే మా భవిష్యత్తు'కు అపూర్వ ఆదరణ
- వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి



మహిళకు పథకాల కరపత్రం అందిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, పక్కన ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకుడు బాలరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు

ఆనందపురం : ఎవరు ఎన్ని కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనాన్ని అడ్డుకోలేరని, అతనికి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానముందని వైఎస్సార్ సీపీ రీజినల్ కో - ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఆనంద పురంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకు లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజా స్పందన అమోఘంగా ఉందన్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతవుతుందని చంద్ర బాబు, పవన్ కల్యాణ్ కుయుక్తులు పన్నుతున్నారని, ప్రజలు వాటిని తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉన్నార న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగు స్థానాలు గెలవ గానే అధికార పార్టీ బలం కోల్పోయిందని, రాబోయే కాలంలో అధికారంలోకి వస్తామని అనుకూల మీడి యాలో చంద్రబాబు దుష్ప్రచారానికి పూనుకున్నార న్నారు. ఆ ప్రచారాన్ని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతానని సుదీర్ఘ పాదయాత్రలో జగన్ మాటిచ్చారని, ఆ హామీ ప్రకారమే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పార్టీలకతీతంగా అవినీతికి అవకాశం లే కుండా పథకాల లబ్ధిని నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని చెప్పారు.

టీడీపీకి ఓటేస్తే పేదలకు తీవ్ర నష్టం

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రతి ఇం టికీ కార్యకర్తలు వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అభి ప్రాయాలు సేకరిస్తుంటే జనం ముఖంలో కనిపిస్తున్న ఆనందానికి అవధులు లేవన్నారు. ముఖ్యమంత్రి సం దేశాన్ని ఇంటింటికీ చేరవేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించమని మద్దతు కోరాలన్నారు. పొరపాటున టీడీపీకి ఓటేస్తే ప్రభుత్వ పథకాలు అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్ల పైనే మొట్టమొదట వేటు పడుతుందని, సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తారని, దీనివల్ల లక్షలాది మంది పేదలు నష్టపో తారని చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో కార్యక్ర మాన్ని ఎంత విజయవంతం చేస్తే ఇక్కడ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంత మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. తొందరలోనే భీమిలిలో ముఖ్యమంత్రి కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. మే 3న భో గాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకు స్థాపన చేస్తారని చెప్పారు.

ప్రస్తుతం పారదర్శక పాలన

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు పసుపులేటి బాలరాజు మాట్లా డుతూ టీడీపీ పాలనలో ప్రతిపక్ష నాయకులను కార్యా లయాల్లోకే రానిచ్చేవారు కాదన్నారు. పథకాల అమ లులో వివక్ష ఉండేదన్నారు. ప్రస్తుతం పారదర్శక పాలన సాగుతుండడంతో టీడీపీ కుటుంబాలకు కూడా లక్షలాది రూపాయల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి పలు ఇళ్లకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిం చి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు కోరారు. కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, సర్పంచ్ చందక లక్ష్మి, చందక సూరిబాబు, షిణగం రామా రావు, చందక అప్పలస్వామి, షిగణం చిన రామారావు, దొంతల వెంకట నారాయణ, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వై.సూర్యనా రాయణ, బోని అప్పలనాయుడు, ఎంపీపీలు వాసు రాజు, కంటుబోతు రాంబాబు, నాయకులు గాడు వెంకటప్పడు, సుంకరి గిరిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెదబాబు, కాకర్లపూడి శ్రీకాం త్‌రాజు, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గం డ్రెడ్డి శ్రీను, బంటుబిల్లి మణిశంకర నాయుడు, కోరాడ ముసలినాయుడు, పాండ్రంకి శ్రీను, బొట్టా రామకృష్ణ, భాగం స్వాతి సుధాకర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

16 నుంచి సింహగిరిపై చందనం అరగదీత

సింహాచలం : సింహగిరిపై తొలివిడత చందనం అరగదీత కార్యక్రమాన్ని ఈ నెల 16 నుంచి శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు సింహాచలం దేవస్థానం ఏఈవో ఐజిరోతు శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 గంటలకు ఆలయంలో తొలి చందనం చెక్కకు పూజలు నిర్వహించిన అనంతరం అరగదీత ప్రారంభమవుతుందని తెలిపారు. పన్నెండు మణుగుల చందనం (480 కిలోలు చందనం)లో ఉండే శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఒక్క వైశాఖ శుద్ధ తదియ రోజు (చందనో త్సవం రోజు) మాత్రమే నిజరూప దర్శనాన్ని అందజేస్తారు. అదే రోజు రాత్రి స్వామికి తొలి విడతగా మూడు మణుగుల చందనాన్ని (120 కిలోలు) సమర్పించి మళ్లీ నిత్యరూపభరితున్ని చేస్తారు. తదుపరి వైశాఖ, జ్యేష్ట, ఆషాడ పౌర్ణమి రోజుల్లో మరో మూడేసి మణుగుల చందనాన్ని (120 కిలోల చొప్పున) స్వామికి సమర్పిస్తారు. ఈ నెల 23న చందనోత్సవం కావడంతో ఆ రోజు రాత్రి తొలివిడతగా సమర్పించేందుకు చందనాన్ని సమకూర్చేం దుకు అరగదీతను చేపట్టనున్నారు. ఈ మేరకు ఆలయ బేడా మండపంలో అరగదీతకు వీలుగా శానలను ఏర్పాటు చేశారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ దాలపల్లి కొండబాబు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డులో ఎన్నడూ లేని విధంగా విలీన పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతోందని కార్పొరేటర్ కొండబాబు అన్నారు. కాపులుప్పాడ పరిధి పాత పరదేశిపా లెంలో రూ. 18 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. వార్డులో అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మిస్తు న్నామని, వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతీ ప్రాంతం అభివృద్ధి చెందాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సాడి రమణ, సన్యాసిరెడ్డి, ఎరుసు అప్పలకొండరెడ్డి, మరుపిల్లి చిన్నారావు, విష్ణు, రాసయ్య తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ కార్యవర్గం

మధురవాడ: జీవీఎంసీ జోన్ – 2 కేంద్రంలోని మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కార్యక్రమాలపై సమీక్షిం చి, భవిష్యత్ లక్ష్యాలు నిర్దేశించుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మ న్‌గా నక్క శ్రీధర్, అధ్యక్షుడిగా పోతిన శివ నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా ఆర్.వై.కు మార్, అల్లాడ వెంకటరావు, కోనేటి రామకృష్ణ, భోగవిల్లి రామచంద్రరావు, ఎస్.రామారావు, ఎమ్.రామునాయుడు, సెక్రటరీగా ఆకుల శ్రీని వాసరావు, జాయింట్ సెక్రటరీగా జి.శ్రీనివా సరెడ్డి, ఎస్.శివ ప్రసాద్, కె.రామచంద్ర ప్రభు, ఎన్.నర్సునాయుడు, కోశాధికారిగా కెంబూరి రామకృష్ణరావు ఎన్నికయ్యారు. మధురవాడ పరిధిలోని బిల్డర్స్ సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ



అప్పారావుకు సరకులు అందిస్తున్న కార్మికులు

తగరపువలస: స్థానిక సంపత్ వినాయక మినీ గూడ్స్ వెహికల్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందివలస అప్పా రావు అనే కార్మికునికి నిత్యావసర సరకులు బుధవారం అందించారు. ప్రమాదం కారణం గా ఉపాధి లేక, ఇంటికే పరిమితమైన శ్రీరామ్ నగర్‌కు చెందిన అప్పారావుకు జీరు సత్యనారా యణరెడ్డి, జీరు వెంకటరావు, తమ్మిన రామకృ ష్ణ, కొసన గిరి, వెంపాడ శ్రీనివాసరెడ్డి సరకులు అందించారు.

తాబేలు బంద కాలువ పరిశీలన



చిట్టివలస తాబేలు బంద కాలువను పరిశీలిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది

తగరపువలస: జీవీఎంసీ చిట్టివలస సర్వే నంబర్ 68/41లోని తాబేలు బంద కాలువను భీమిలి తహసీల్దార్ కోరాడ వేణుగోపాల్ బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తహసీల్దా ర్‌తో మాట్లాడుతూ కాలువను పూడ్చివేయడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు, వ్యవసాయ భూములు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఆయన మాట్లా డుతూ ఈ సర్వే నంబరులోని భూములను సర్వే చేసి ఆర్డీవోకు నివేదిక ఇవ్వనున్నామని తెలిపారు.

ముగిసిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

తగరపువలస: అంబేడ్కర్ జయంతి, కస్తూర్బా గాం ధీ జయంతి సందర్భంగా భీమిలి ఆదర్శ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు, హిందీ భాషల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మం డలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లా డుతూ ఈ పోటీల్లో వంద మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో పన్నెండు మందికి శుక్ర వారం బహుమతులు అందిస్తామని తెలిపారు.

అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకుడికి రిమాండ్



గాయాలతో అమర్‌నాథ్

పద్మనాభం: అక్రమంగా స్కూటీలో గంజాయి తరలి స్తున్న నిందితుడిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్టు సీఐ ఎస్.సన్యాసినాయుడు తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. చిన రుషికొం డకు చెందిన వాసుపల్లి అమర్‌నాథ్ ఈ నెల 10న అరకు నుంచి 3.19 కిలోల గంజాయి కొనుగోలు చేసి స్కూటీలో వేరొక వ్యక్తితో కలిసి పద్మనాభం మీదుగా చిన రుషికొండ తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలో పద్మ నాభం రచ్చబండ వద్దకు రాగానే రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అమరనాథ్‌కు నుదుటి భాగంలో బలమైన గాయాలవ్వడం తో చికిత్స కోసం విజయ నగరం మహారాజా ఆస్ప త్రిలో చేర్పించారు. అనం తరం అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్టు నమోదు చేసిన కేసులో అమర్‌నా థ్‌ను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మధురవాడ పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటుతున్న వైద్యురాలు, విద్యార్థులు

మధురవాడ: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మధురవాడ పీహెచ్‌సీ వైద్యురాలు దీపిక అన్నారు. చైతన్య ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో వలంటీర్లు బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సౌభాగ్యమణి, కె.శ్రీనివాసరావు, చైతన్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సురేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కె.సు నీల్ బాబు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పీఎన్‌బీ వార్షికోత్సవం



తాళ్లవలసలో మొక్క నాటుతున్న పీఎన్‌బీ బ్రాంచి మేనేజర్ మోనిక

తగరపువలస: పంజాబ్ నేషనల్ బ్యాంక్ 129వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాంచ్ వద్ద మేనేజర్ మోనిక ఆధ్వర్యంలో బుధవారం వేడు కలు నిర్వహించారు. 1895లో స్వాతంత్ర సమర యోధుడు లాలా లజపతిరాయ్ రూ.2 లక్షల మూల ధన పెట్టుబడి, రూ.20వేల నిర్వాహక మూలధనం తో లాహోర్ కేంద్రంగా ఈ బ్యాంకును స్థాపించారని బ్రాంచి మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తాళ్లవలస మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ బాలల కేంద్రం వద్ద మొక్కలు నాటి వారికి ఫల హారాలు అందించారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పరిధిలో అభివృద్ధి పనులు

భీమునిపట్నం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి నట్టు కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారా యణ తెలిపారు. బుధవారం ఇక్కడి కార్యాలయం లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో తగరపువలసలో రైతు బజారు ఏర్పాటుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వచ్చే సెప్టెంబర్ నాటికి రైతు బజారుతోపాటు షాపింగ్ కాంప్లెక్స్ అందుబా టులోకి వస్తుందన్నారు. అలాగే ఆనందపురం మార్కెట్‌లో 200 షాపుల ఏర్పాటుతోపాటు రైతులు పండించిన పంటలు పాడైపోకుండా ఒక మినీ కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తామన్నారు. ఇక్కడ శిథిల మైన మార్కెట్ కమిటీ కార్యాలయం భవనం స్థానం లో కొత్తది నిర్మిస్తామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, డైరెక్టర్లు భాగం స్వాతి సుధాకర్, రౌతు శ్రీను, పల్లా అప్పారావు, పందిరి ఆదిలక్ష్మి, కనకల సన్యాసినాయుడు, ఎర్రా దేవి, గీతల చెల్లెమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ

తగరపువలస: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమం త్రి అయిన తర్వాత నాడు – నేడు, అమ్మ ఒడి తది తర పథకాలతో ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగిందని సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొకర పద్మావతి అన్నారు. బుధవారం పాఠశాలలో వార్షి కోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీ టుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించా రన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో తల్లిదం డ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్ రాంబాబు, ఉపా ధ్యాయుడు జి.దుర్గాప్రసాద్, లీలా, కాకి రమ్య తది తరులు పాల్గొన్నారు.

పాఠశాలల చెంతకే జగనన్న విద్యా కానుకలు

- ఆర్జేడీ జ్యోతికుమారి



మాట్లాడుతున్న ఆర్జేడీ జ్యోతికుమారి

పద్మనాభం: జగనన్న విద్యా కానుకలు పాఠశాలల చెంతకే చేరవేయనున్నట్టు ఆర్జేడీ జ్యోతి కుమారి తెలిపారు. గతంలో మాదిరి స్కూల్ కాంప్లెక్స్‌లకు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాల్సిన అవసరం లేదన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్పీలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బం దితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జ్యోతికుమారి మాట్లాడుతూ పాఠశాలల వద్దకు జగనన్న విద్యా కానుకలు తీసుకెళ్లి ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. మండల స్టాక్ పాయింట్‌కు ఈ నెల 15 నుంచి మే నెలాఖరు వరకు జగనన్న విద్యా కానుకలు వస్తాయన్నారు. వాటిని రిసీవ్ చేసుకోవాలన్నారు. వాటిని పాఠశాల లకు చేరవేసేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవా లన్నారు. సమగ్ర శిక్షా ఏపీసీ శ్రీనివాసరావు మాట్లా డుతూ సూస్‌ను సైజులు, బ్యాగులను స్మాల్, మిడిల్, లార్జ్‌ల వారీగా స్టాక్ పాయింట్‌లో పెట్టుకో వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాల న్నారు. ఏపీసీ అప్పలనాయుడు, సీఎంవో శిరీష, ఎంఈవో శివరాణి పాల్గొన్నారు.

భీమిలి స్టాక్ పాయింట్ ప్రకృతి స్కూల్

తగరపువలస: 2023 – 2024 విద్యా సంవత్సరానికి భీమిలి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరఫరా చేసే జగనన్న విద్యా కానుకల స్టాక్ పాయింట్‌ను బ్యాంకు కాలనీలోని ప్రకృతి స్కూ ల్‌గా గుర్తించారు. ఈ మేరకు ఆర్జేడీ జ్యోతి కుమారి, సర్వశిక్షా అభియాన్ పీవో శ్రీనివాసరావు, ఏఎంఎస్ వో శిరీష తదితరులు బుధవారం ఆ పాఠశాలను సం దర్శించారు. 9 రకాల విద్యా కానుకలు ఈ నెల 15 తర్వాత మండలాల వారీగా స్టాక్ పాయింట్‌కు చేరను న్నందున వాటికి సరైన భద్రత, కాపలాదారులు అవ సరం కావడంతో ప్రకృతి స్కూల్‌ను ఎంపిక చేశామ న్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సీఆర్పీలు అనంతలక్ష్మి, దయాళ్, అప్పలకొండ, త్రినాథ్, వంశీ ధర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆనందపురంలో ఆర్జేడీ పర్యటన

ఆనందపురం : ఆనందపురంలో ఆర్జేడీ జ్యోతి కుమారి బుధవారం పర్యటించారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను స్టోర్ చేసే గదిని పరిశీలించారు. కిట్లను స్టోర్ చేసిన ప్పటి నుంచి పంపిణీ చేసే వరకు పాడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయులకు వివ రించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావే శమై విద్యా బోధన ప్రగతిపై చర్చించారు. హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం



మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన కలిగిస్తున్న వ్యవసాయాధికారులు

ఆనందపురం : భూసార పరీక్షలు ఆధారంగా పొలా లకు రైతులు ఎరువులు వాడితే నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయా ధికారి కె.అప్పలస్వామి సూచించారు. మండలం లోని వేములవలస రైతు భరోసా కేంద్రంలో బుధ వారం మట్టి సేకరణ, పరీక్ష విధానాలపై అధికారు లకు, రైతులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ భూమి సారాన్ని తెలుసుకోకుండా విచ్చలవిడిగా ఎరువులు వాడడం వల్ల మట్టిలో సమతుల్యత లోపించి తీవ్రనష్టం జరిగి పంటలో దిగుబడులు గణనీయంగా తగ్గిపో తాయన్నారు. భూసార పరీక్షలు చేయించుకొని వ్యవసాయాధికారులు సూచించిన మోతాదులో ఎరువులు వాడితే ఖర్చు తగ్గడంతోపాటు అధికో త్పత్తి సాధించవచ్చన్నారు. భీమిలి డివిజన్ ఏడీ బి.విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ గ్రామ సహాయకుడు విధిగా క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించి వాటి ఫలితాలను రైతులకు వివరించి తగు సూచనలు చేయాలన్నారు. ఈ సంద ర్భంగా అధికారులు మట్టి సేకరణపై క్షేత్ర స్థాయిలో రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యానవ నాల శాఖ అధికారి మన్మథరావు, జిల్లా శిక్షణాధికారి సీహెచ్.సుబ్రహ్మణ్యం, ఏడీఏలు మాణిక్యాంబ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'



కాపులుప్పాడలో మహిళకు కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ దాలపల్లి కొండబాబు తదితరులు



తాటితూరులో సర్వేలో ఎంపీపీ వాసురాజు, ప్రజాప్రతినిధులు



ఎండాడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కొమ్మాది: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం వాడవాడలా ఉత్సాహంగా సాగుతోంది. కన్వీనర్లు, గృహసారథులతోపాటు స్థానిక నాయకులు ఉల్లా సంగా పాల్గొంటున్నారు. బుధవారం జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ రాజీవ్‌నగర్‌లో జగనన్నే మా భవి ష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జి ఉప్పులూరు గోపి, కన్వీనర్లు మాదు చంటి, రామనా యుడు, నొడగల రాంబాబు, రామ్మోహన్, అప్ప లస్వామి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడలో నిర్వహిం చిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కార్పొరేటర్ కొండబాబు పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. కన్వీనర్లు సాడి రమణ, మరుపిల్లి చిన్నారావు, సన్యాసిరెడ్డి, రాసయ్యరెడ్డి, విష్ణు తది తరులు పాల్గొన్నారు.

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా బుధ వారం భీమిలి మండలంలోని తాటితూరు, టి.నగర పాలెం, మజ్జిపేట, చిప్పాడ, మూలకుద్దు, రేఖవా నిపాలెం, దాకమర్రి, బోడమెట్టపాలెం, శింగనబం ద, మజ్జివలస, నారాయణరాజుపేట, లక్ష్మీపురం, తాళ్లవలస, అన్నవరం, పెదనాగమయ్యపాలెం, అమనాం పంచాయతీల్లో నాయకులు, కన్వీనర్లు, గృ హసారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లారు. తాటితూరు పంచాయతీలో భీమిలి ఎంపీపీ దం తులూరి వాసురాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షుడు గాడు శ్రీను, మండల కన్వీనర్ సరగడ రఘు నాథరెడ్డి, సర్పంచ్ శిరిగుడి సంతోషి, ఎంపీటీసీ సభ్యురాలు ఉండబట్ల ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కన్వీనర్లు దుంపల నాగమణి, పొట్నూరు చంద్రశేఖర్, శిరిగుడి ఈశ్వరరావు, జాం బిరెడ్డి, గురునాయుడు, సింగిడి అప్పలరాజు తదిత రులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరితో మాట్లాడి గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం పాలనలో తేడాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జీవీఎంసీ 1, 2 వార్డుల్లోనూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

దేశంలోనే బెస్ట్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



లబ్ధిదారులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : పేదల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే బెస్ట్ సీఎం అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీని వాసరావు అన్నారు. మండలంలోని లొడగలవాని పాలెం పంచాయతీ, నేల్తేరులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చం ద్రబాబుకు పేదలంటే గిట్టదని, అందుకే టీడీపీ పాలనలో అర్హులను గుర్తించకుండా జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకు ఆ పార్టీ వారికే పథకాలు మంజూరు చేసేవారన్నారు. దీంతో అంతులేని అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం సచి వాలయ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రామాణికంగా పథ కాలను పారదర్శకంగా అమలు జరపడంతో రాష్ట్రం లో పేదరికం క్రమంగా తగ్గుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నా, సంక్షేమ పథ కాలు నిరంతరం కొనసాగాలన్నా జగన్‌మోహన్‌రె డ్డినే మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, ఎంపీటీసీ సభ్యుడు రౌతు వెంకట రావు, సర్పంచ్ లొడగల రాజేశ్వరి, పాండ్రంకి అప్పారావు, రౌతు అప్పలరాజు, బంక సూర్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ మెమోరియల్ పార్కు అభివృద్ధి



ప్రారంభానికి సిద్ధం చేసిన అంబేడ్కర్ విగ్రహం

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని అంబేడ్కర్ మెమోరియల్ పార్కును మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎంపీపీ కంటు బోతు రాంబాబు మం డల పరిషత్ నిధులతో ఈ పార్కును అభివృద్ధి చేశారు. ప్రహరీకి రం గులు, లోపల గచ్చుపై టైల్స్ వేశారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుం కర గిరిబాబు, వైస్ ఎం పీపీలు కోరాడ మంజు, ఈర్ల రాజేశ్వరి ఆర్థిక సహకారంతో కొత్తగా అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం వద్ద నిచ్చెన, పార్కుకు గేటు ఏర్పాటు చేశారు. త్వరలో ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

సాగర్‌నగర్ తీరానికి డాల్ఫిన్ కళేబరం



సాగర్‌నగర్ బీచ్‌కు కొట్టుకొచ్చిన డాల్ఫిన్ కళేబరం

కొమ్మాది: పర్యాటక ప్రాంతం సాగర్‌నగర్ తీరానికి బుధవారం సాయంత్రం డాల్ఫిన్ కళేబరం కొట్టుకొచ్చింది. సముద్ర జలాల్లో కాలుష్యం ఎక్కువైన ప్పుడు, లేదా సముద్రంలో ఉష్ణో గ్రతలు అత్యధిక స్థాయిలో ఉన్న ప్పుడు అందులోని జీవులు మృ త్యువాత పడుతుంటాయని మత్స్యకారులు తెలిపారు. గతం లో కూడా రుషికొండ, సీతకొం డ, తొట్లకొండ బీచ్ వద్దకు డాల్ఫిన్ మృతదేహాలు కొట్టు కొచ్చాయి. ఇలా డాల్ఫిన్లు మృ త్యువాత పడడం కలిచివేస్తోం దని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.